


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 19-04-2023 సంపుటి : 04 సంచిక : 202 పేజీలు : 4 వెల : రూ 3-00

## జగన్ ఆదర్శంగా ఎమ్మెల్యే ఆళ్ల దోపిడీ

యధేచ్ఛగా మైనింగ్ మాఫియా కార్యక్రమాలు

ఉండవల్లి కొండను మాయం చేస్తున్న అక్రమార్కులపై చర్య తీసుకోవాలి

గొర్రెల కాపరులకు అండగా ఉంటామని లోకేశ్ హామీ

దేవనకొండలో కొనసాగిన యువగళం యాత్ర





కర్నూలు,ఏప్రిల్18 : సహజ వనరుల దోపిడీలో సీఎం జగన్ రెడ్డిని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి ఆదర్శంగా తీసుకున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ముఖ్యమంత్రి ఇంటికి కూత వేటు దూరంలో ఆళ్ల మైనింగ్ మాఫియా యధేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతుంద న్నారు. ఉండవల్లి కొండను మాయం చేస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళ వారం కర్నూలు జిల్లాలోని దేవనకొండలో యువగళం పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రుషికొండకు గుండు కొడితే.. ఆళ్ల రామకృష్ణారెడిఏకంగా ఉండవల్లి కొండ ను మింగేశారని అన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి మైనింగ్ మాఫియా బెదిరింపులకు భయపడకుండా పోరాడి కొండపై జరుగుతున్న గ్రావెల్ లూటీని బయటపెట్టిన మంగళగిరి టీడీపీ నాయకులు, కార్యకర్తల్ని నారా లోకేష్ అభినందించారు. ఇదిలావుంటే టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఎక్కడికక్కడ ప్రజలు పెద్ద ఎత్తున లోకేష్ పాదయాత్రకు తరలివస్తున్నారు. యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. పాదయాత్ర చేస్తున్న లోకేష్‌కు మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలుకుతున్నారు. జగన్ ప్రభుత్వంలో తాము పడుతున్న బాధలను ప్రజలు లోకేష్‌కు వివరిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి సమస్యలు తీర్చుతామంటూ లోకేష్ పాదయాత్రలో హామీలు ఇస్తున్నారు. మంగళవారం ఉదయం పల్లెదొడ్డి క్యాంప్ సైట్ నుంచి 74వ రోజు యువగళం పాదయాత్రను నారా లోకేష్ ప్రారంభించారు. పాదయాత్రలో భాగంగా గ్రామంలో మహిళా రైతు నాగమ్మ నిర్వహిస్తున్న గొర్రెల ఫామ్‌ను పరిశీలించారు. రైతు నాగమ్మ, భర్త కృష్ణన్న గౌడ్‌తో మాట్లాడి గొర్రెల పెంపకంలో వారు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండేళ్లుగా షెడ్ ఏర్పాటు చేసుకొని గొర్రెల ఫామ్ నిర్వహిస్తున్నామని, షెడ్ నిర్మాణానికి రెండున్నర లక్షల ఖర్చు అయ్యిందని తెలిపారు. మొదటి ఏడాది 50 గొర్రెలతో ఫామ్ ప్రారంభించామని చెప్పారు. రెండేళ్లలో రెండు లక్షల నష్టం రావడంతో ప్రస్తుతం 30 గొర్రెలు మాత్రమే పెంచుతున్నామని మహిళా రైతు తెలిపారు. ఏడాదికి మేత, దాణా, మందులు, ఇతర ఖర్చులు సుమారుగా రెండు లక్షలు అవుతుందని అన్నారు. ఇంత కష్టం చేస్తే రోజు కూలీ మాత్రమే మిగులుతుందని వాపోయారు. ప్రభుత్వం నుంచి షెడ్ నిర్మాణం, మేత, దాణా, మందులు కొనడానికి ఎటువంటి సహాయం, సబ్సిడీలు రావడం లేదు అంటూ మహిళా రైతు నాగమ్మ కన్నీరు పెట్టుకున్నారు. మహిళా రైతు సమస్యలు విన్న లోకేష్ వారికి అభయమిచ్చారు. అధైర్య పడొద్దు అంటూ నాగమ్మకు ధైర్యం చెప్పారు. అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రానికి ఎంత ప్రమాదమో కల్లారా చూస్తున్నానన్నారు. గొర్రెల పెంపకం కోసం టీడీపీ పాలనలో అనేక చర్యలు తీసుకున్నామన్నారు. గొర్రెలు కొనడానికి సబ్సిడీ రుణాలు అందించామని... మేత, దాణా, మందులు అన్ని సబ్సిడీ ధరకి అందించామని గుర్తుచేశారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వం గొర్రెల పెంపకానికి ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు.

## ఢిల్లీ పర్యటనకు రావాలని సీఎం జగన్‌ను కోరాం: సీఎస్ జవహర్ రెడ్డి

తాడేపల్లి: తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిల అంశం కోర్టు పరిధిలో ఉందని ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. సమస్యను పరిష్కరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సీఎం జగన్ అనేకసార్లు కోరారని పేర్కొన్నారు.ఇప్పటికే పలు అంశాలపై కేంద్రంతో చర్చలు జరిపామని చెప్పారు. మరోసారి కేంద్రంతో చర్చించేందుకు ఢిల్లీ వెళ్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూలోటుతోపాటు పలు అంశాలను చర్చిస్తామని పేర్కొన్నారు.ఈ మేరకు సీఎస్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ పర్యటనకు రావాలని సీఎంను కూడా కోరినట్లు జవహర్ రెడ్డి తెలిపారు. వ్యక్తిగత పర్యటనల వాయిదాకు సీఎం అంగీకరించారని పేర్కొన్నారు. తామంతా రేపు ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నామని.. అవసరమైతే సీఎం జగన్ కూడా ఢిల్లీకి వస్తారని తెలిపారు.



## వివేకా హత్యకేసులో సునీత భర్తపైనా అనుమానాలు

విచారణ సజావుగా సాగాలనే కోరుకుంటున్నాం

విజయకుమార్ స్వామి రాకపై తప్పుడు ప్రచారాలు

మీడియా సమావేశంలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి



అమరావతి,ఏప్రిల్18: మాజీ మంత్రి వైఎస్ వివేకానం దరెడ్డి హత్య కేసులో సీబీఐ దూకుడు పెంచిన నేపథ్యంలో కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలో వివేకా కేసులో చట్టం తనపని తాను చేసుకుపోతుం దన్న విశ్వాసం ఉందని టీటీడీ ఛైర్మన్ వైవీసుబ్బారెడ్డి అన్నారు. నిజాలు తేల్చే పద్ధతిలో విచారణ జరగాల న్నారు. వివేకా నంద రెడ్డి హత్య కేసు విచారణలో ఒత్తిడులు ఉన్నాయని అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. వివేకాకు ఉన్నవేరే సంబంధాల గురించి ఫోటోలు చూస్తున్నామని... సునీత భర్త రాజశేఖర్ రెడ్డి పాత్రపై కూడా విచారణ జరపాలని వైవీ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. లాబియిస్ట్ విజయ్‌కుమార్‌ను సీఎం జగన్ మోహన్ రెడ్డి తన వద్దకు పిలిపించుకున్నారంటూ వస్తున్న వార్తలను వైవీసుబ్బారెడ్డి ఖండిం చారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కొన్ని పత్రికలు ప్రభు త్వంపై దుమ్మెత్తి పోస్తున్నాయన్నారు. విజయ్‌కుమార్ స్వామిని, కడప ఎంపీ అవినాష్ రెడ్డి కేసులో లాబీయింగ్‌కి వాడుకుంటున్నారని వార్తలు వచ్చాయని మండిపడ్డారు. విజయ్‌కుమార్ స్వామి ఎవరి ద్వారా... ఎందుకు.... ఎవరి విమా నంలో వచ్చారు అని ప్రశ్నించారు. 2007 నుంచి విజయ్ కుమార్ స్వామి తనకు తెలుసని అన్నారు. ఆయన విజయవాడకు వచ్చారని తెలిసి.. సీఎం జగన్‌ను కలిసి ఆశీ స్సులు ఇవ్వమని తానే విజయ్‌కు మార్ స్వామిని అడిగినట్లు తెలిపారు. సీఎం జగన్‌కు ఆశీస్సులు ఇవ్వడానికి వస్తే లాబీయింగ్ కోసం అని రాస్తున్నా రని మండిపడ్డారు. అసలు విజయకు మార్ స్వామిని ఎందుకు తీసుకువచ్చారో తెచ్చిన వాళ్లు చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే ఆశీ స్సులు కోసం... మేము చేస్తే లాబీ యింగ్ కోసమా? అని ప్రశ్నించారు.

## సీఎం జగన్ శ్రీకాకుళం జిల్లా పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే..



శ్రీకాకుళం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి రేపు(బుధవారం) సీఎం జిల్లాకు రానున్నారు.బుధవారం ఉదయం 8 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు బయల్దేరుతారు.ఉదయం 9.20కు విశాఖపట్టణం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.9:30 గంటలకు విశాఖపట్టణంలో బయల్దేరి సంతబొమ్మాళి మండలం మూలపేటలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు 10.15 గంటలకు చేరుకుంటారు. 10.20 గంటలకు హెలీప్యాడ్ వద్ద నాయకులు సీఎంకు స్వాగతం పలుకుతారు. 10.25 గంటలకు హెలీప్యాడ్ నుంచి పోర్టు శంకుస్థాపన పైలాన్ ఆవిష్కరణకు బయల్దేరుతారు.10:30 నుంచి 10:47 వరకు పోర్టు శంకుస్థాపన, గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11 గంటలకు మళ్లీ హెలీకాప్టర్‌లో బయల్దేరి 11.10 గంటలకు నౌపడ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు.11.10 నుంచి 11.20 వరకు హెలీప్యాడ్ వద్ద నాయకులంతా సీఎంకు స్వాగతం పలుకుతారు.11.25 గంటల నుంచి 11.35 వరకు నౌపడ వద్ద పోర్టు నిర్వాసిత కాలనీకి శంకుస్థాపన చేస్తారు.

## 25 వరకు అవినాష్‌రెడ్డి అరెస్ట్ వద్దు : హైకోర్టు

హైదరాబాద్: వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయొద్దని తెలంగాణ హైకోర్టు సిబిఐకి సూచించింది.ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనల తర్వాత.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల్లో ఈ నెల 25వ తేదీ వరకు అరెస్ట్ చేయొద్దని సీబీఐని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది.పిటిషన్‌పై విచారణ సమయంలో అవినాష్‌రెడ్డి తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ మొత్తం ఆడియో,



వీడియో రికార్డింగ్ చేయాలని సీబీఐని ఆదేశించింది. అలాగే రేపటి నుంచి 25వ తేదీవరకు సీబీఐ విచారణకు హాజరు కావాలని అవినాష్‌రెడ్డిని ఆదేశించింది. అలాగే.. 25వ తేదీన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తుది తీర్పు ఇస్తామని తెలిపింది.ఇదిలా ఉంటే.. వివేకా కేసులో ముందస్తు బెయిల్ కోసం అవినాష్‌రెడ్డి పిటిషన్ వేయగా రెండు రోజులపాటు వాదనలు జరిగాయి. మంగళవారం గంటన్నరకు పైగా హాట్‌హాట్‌గా వాదనలు కొనసాగాయి.సీబీఐ విచారణ మొత్తం ఆడియో, వీడియో రికార్డు చేయమన్నారుఈ నెల 25వ తేదీ వరకూ ఎంపీ అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని సీబీఐకి హైకోర్టు స్పష్టం చేసినట్లు అవినాష్ తరఫు న్యాయవాది తెలిపారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ' సీబీఐ ప్రశ్నలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని హైకోర్టు సూచించింది. సీబీఐ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయమన్నారు. ఈ నెల 25 వరకూ అవినాష్‌ను అరెస్ట్ చేయవద్దని కోర్టు చెప్పింది. రేపటి నుంచి 25 వరకూ అవినాష్ విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది' అని పేర్కొన్నారు.

### మార్గదర్శిపై 17 ఏళ్ల న్యాయ పోరాటంలో కీలక మలుపు ఇది: ఉండవల్లి

న్యూఢిల్లీ: మార్గదర్శిపై 17 ఏళ్ల న్యాయ పోరాటంలో కీలక మలుపు చోటుచేసుకుందని మాజీ ఎంపీ, సీనియర్ న్యాయవాది ఉండవల్లి అరుణ్ కుమార్ వ్యాఖ్యానించారు.ఈ మేరకు సుప్రీంకోర్టులో మార్గదర్శి కేసు విచారణ సందర్భంగా ఉండవల్లి అరుణ్ కుమార్ సాక్షి మీడియాతో మాట్లాడారు.'డిపాజిట్లను ఎంత మందికి తిరిగి చెల్లించారు?. చెక్కుల రూపంలో ఇచ్చారా?. మరో రూపంలో ఇచ్చారా?. డిపాజిటర్ల అన్ని వివరాలను కోర్టుకు అందజేయాలి. ఒకచోట హెచ్‌యూఎఫ్, మరో చోట ప్రొప్రైటరీ అని ఎందుకు రాశారు?. ఈ విషయాలన్నింటికీ సమాధానం చెప్పాలి' అని పేర్కొన్నారు.కాగా మార్గదర్శి కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. డిపాజిట్ల వివరాలు బయటపెట్టాలని సుప్రీం ఆదేశించింది.

## ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులకు ఎసరు

నవరత్నాల పేరిట పందేరంతో ఓటు బ్యాంక్

వైకాపా తీరుపై మండిపడుతున్న టిడిపి

విజయవాడ,ఏప్రిల్18 : నవరత్నాల పేరిట డబ్బు పంచుతున్నామని చెప్పి ఎస్సీ సబ్‌ప్లాన్ కేటాయింపులు ఎత్తివేశారని టిడిపి విమర్శల చేస్తోంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు నిలిచిపోయింది. ఫలితంగా దళితులకు ఉన్నవి కూడా పోయాయని టిడిపి నేత నక్కా ఆనంద్‌బాబు మండిపడుతున్నారు. మరోవైపు ఈ ప్రభుత్వం తమదే అని భావిస్తున్న దళితులకు గ్రామాలలో పెత్తందార్ల నుంచి పరాభవం ఎదురవుతోంది. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి. విద్యావంతులైన దళితులు ఇప్పుడిప్పుడే వాస్తవాలను గ్రహిస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన పెంపొందించాలన్న సదుద్దేశంతో ఏర్పాటుచేసిన డ్వాక్రా గ్రూపులను కూడా సంక్షేమం పేరిట నిర్వీర్యం చేస్తున్నారని టిడిపి నేతలు విరుచుకుపడుతున్నారు. డ్వాక్రా గ్రూపుల విషయంలో టిడిపి ముందు నుంచి పట్టుదలగా పనిచేసింది. వారే తమ ఓటుబ్యాంకుగా భావించింది. అయితే సిఎం జగన్ ఇప్పుడు మరో రకంగా వారికి అండగా నిలుస్తున్నారు. అయితే విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, మద్యం ధరలు భారీగా పెంచి, నవరత్నాల పేరుతో పంచుతున్నారని టిడిపి విమర్శలు చేస్తోంది. ఉత్పాదక రంగాలపై ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోవడం వల్ల రెవెన్యూ లోటు భారీగా పెరిగిపోతుంది. ఆ పరిస్థితి ఏర్పడితే జీఎస్‌డీపీ పడిపోయి అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తోంది. ఓటు బ్యాంకును తీర్చిదిద్దు కోవడానికై ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా పంచిపెట్టడం పరికాదని విమర్శలు వస్తున్నాయి. డ్వాక్రా మహిళలను సొంత కాళ్లపై నిలబడకుండా చేసి ప్రభుత్వ సాయం కోసం అర్రులు చాచేలా చేస్తున్నారని మండిపడుతున్నారు.

## ఏపీ విద్యార్థులకు అలర్ట్..

పరీక్షల సమయంలో మార్పు చేసిన విద్యాశాఖ

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు హడలెత్తిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా గరిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుకావడంతో జనం ఇళ్ల నుంచి బయటికి రావడానికి బెంబేలెత్తిపోతున్నారు.ముఖ్యంగా ఏపీలో పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. ఉదయం 8 గంటల నుంచే బానుడి ప్రతాపం తీవ్ర స్థాయిలో కొననసాగుతోంది. ఇక పెరిగిన ఎండల దృష్ట్యా ఏపీ సర్కార్ ఇప్పటికే స్కూళ్లకు ఒంటి పూట బడులు ప్రకటించింది కూడా. ఐతే విద్యార్థులకు సమ్మేటివ్-2 పరీక్షలు సమీపించడంతో ఎండల తీవ్రత దృష్ట్యా పరీక్షల సమయాలను మార్పు చేస్తూ ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతుల వరకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, తొమ్మిదో తరగతికి ఉదయం 8 గంటల నుంచి 11.15 గంటల వరకు పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ సూచించింది. పరీక్షల అనంతరం మధ్యాహ్న భోజనం పెట్టి, విద్యార్థులను ఇళ్లకు పంపిచేలని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.



# సంపాదకీయం

బుధవారం 19-04-2023

## ఎండలతో పోటీ పడుతున్న ధరలు

దేశంలో ఎండలు పెరిగినట్లే ధరలు కూడా పెరిగిపోతుండడంతో సామాన్యుల బాధలు చెప్పనలవి కావడం లేదు. ప్రజల సంపాదన అంతంత మాత్రమే ఉండడం, ధరలు మాత్రం పెరిగిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది మధ్యతరగతి ప్రజల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకుని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు కొత్తగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మళ్లీ కరోనా కేసులు బయట పడుతున్నాయి. కేసులు బాగా పెరిగితే మళ్లీ లాక్ డౌన్ తప్పదు. దీంతో దేశంలో ధరల మోత మరోసారి మోగుతుంది. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నులతో పాటు, వైద్య ఖర్చుల భారీగా పెరిగిపోవడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెలా భారం పెరుగుతూనే ఉంది. కడుపునిండా తినడానికి కూడా భయపడే రోజులు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంటింటి సరుకుల ధరలు భగ్గుమనిపించేలా చేసింది. గతంలో నెలవారిగా సరుకులు ఒకసారి తెచ్చుకుంటే, ఇప్పుడు వారానికోసారి తెచ్చుకోవడమే కష్టంగా ఉంది. జేబులో వెయ్యి రూపాయలు తీసుకొని వెళితే అరకొర సరుకులే వస్తున్నాయి. ఖర్చు లెక్కకు మించి అవుతుంది. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెల నెల భారం పెరుగుతుంది. ఇక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు ఇంటి అద్దెలు, విద్యుత్ చార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్నులు, విద్య, వైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 5గురి కుటుంబ సభ్యుల ఇంటికి కూరగాయలకే వందకు పైగా ఖర్చు అవుతుంది. వీటితో పాటు వంటనూనె లీటరుకు రూ. 170 నుంచి రూ. 190 కి పెరిగింది. బియ్యం కిలో 50 నుంచి 60 వరకు పెరిగింది. ఇవి ఇలా ఉంటే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలు పెరిగాయి. ఇక వంటలో కీలకమైన వంట గ్యాస్ ధర రూ.1,152 ఉంది. డెలివరీ ఖర్చుతో కలిపి రూ.1200. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతూ జనానికి భారంగా మారుతున్నాయి. ఎన్నికలు ఉన్న సమయంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు కేంద్రం కొంత తగ్గించి ఎన్నికలు అయిపోగానే ఆయా రాష్ట్రాల్లో దానికి రెట్టింపుగా పెంచుతూ ఉంది. ఇక సామాన్య ప్రజలు దవాఖానాలోని మందులు కొనాలంటే కూడా ఇబ్బంది పడుతున్నారు. దీర్ఘకాలిక మందుల ధరలు రెట్టింపు అయ్యాయి. యాంటీబయాటిక్స్ ధరలు పెరిగాయి. అలాగే విద్యుత్ చార్జీలు సైతం వివిధ చార్జీల పేరుతో రెండు మూడు నెలలకోసారి ఎడాపెడా పెంచుతున్నారు. దీంతో ప్రైవేటు రంగంలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు కూడా దారుణంగా తయారయ్యాయి. దీంతో కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే ధరల నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గత తొమ్మిదేళ్లలో 60% నుంచి 75% నిత్యావసర ధరలు పెరిగాయి. ఇంటి ఖర్చులు డబుల్ అయ్యాయి. ఈ ధరలు పేద మధ్యతరగతి వారి మీదనే ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా సగటు పౌరుడు రోజురోజుకు పేదరికంలోకి నెట్టుకుపోతున్నాడని కేంద్ర గణాంకాలు తెలుపుతున్నాయి. దేశ జనాభాలో మధ్యతరగతి జనాభా 29%, జాతీయ ఆదాయంలో వారిది 79% వాటా, దేశీయ వస్తు ఉత్పత్తుల వినియోగదారుల్లో 70% వారే ఉన్నారు. అంటే దేశ ప్రగతిలో వారి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా ఇప్పుడు దేశంలోని మధ్యతరగతి కొనుగోలు శక్తి నానాటికీ దిగజారిపోయి నలుగురు కుటుంబ సభ్యుల సగటు ఖర్చు ఈ తొమ్మిదేళ్లలో రెండింతలు అయింది. ద్రవ్యోల్బణ ప్రభావం అన్ని రంగాలపై పడి ధరలు పెంచుతున్నాయి. రెండు ఏళ్లలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లు పెంచడంతో రుణ గ్రహీతలకు ఈఎంఐ భారం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల బాధను అర్థం చేసుకొని ధరల నియంత్రణ చర్యలు తీసుకోవాలి.

## తారక రామమందిరం ఐడియా మార్చేస్తుందా

గన్నవరం, ఏప్రిల్ 18, తెలుగుదేశం పార్టీలో గన్నవరం రాజకీయం రంజుగా మారబోతోంది. పాత నాయకులందర్నీ ఎకతాటి పైకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ఆరంభం అయ్యాయి. ఇందుకు తారక రామ మందిరం ప్రారంభం వేదిక కాబోతోందని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు. నందమూరి, నారా కుటుంబాలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చేందుకు తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో మాజీ శాసన సభ్యుడు దాసరి బాలవర్ధనరావు కీలక అడుగులు వేశారు. 2019 తరువాత వైసీపీకి దగ్గరయిన దాసరి బాలవర్ధనరావు, దాసరి జైరాం రమేష్ ఇప్పుడు తిరిగి టీడీపికి దగ్గరయ్యారు. తారక రామ మందిరం ఉంగుటూరు మండలం ఉంగుటూరులో నిర్మిస్తున్నట్లు స్వయంగా దాసరి బాలవర్ధనరావు తెలిపారు. రామారావు, బసవతారకం విగ్రహాలు ఏర్పాటు చేసి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చేతుల మీదుగా త్వరలో ప్రారంభోత్సవం చేయిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గన్నవరం, గుడివాడ శాసన సభ స్థానాలను తిరిగి టీడీపీ దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చంద్రబాబు, బాలకృష్ణ, పురంధేశ్వరి సహా ఎన్టీఆర్ ఇతర కుటుంబ సభ్యులు అందర్నీ ఆహ్వానిస్తున్నామని దాసరి బాలవర్ధనరావు తెలిపారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు మాట్లాడుతూ.... దివంగత నేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ సీనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో తమకు అనుబంధం ఉందన్నారు. తారక రామ మందిరం ఉంగుటూరు మండలం ఉంగుటూరులో నిర్మిస్తున్నామని, రామారావు, బసవతారకం విగ్రహాలు ఏర్పాటు చేసి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చేతులు మీదుగా త్వరలో ప్రారంభోత్సవం చేయిస్తామని తెలిపారు. చంద్రబాబు, బాలకృష్ణ, పురంధేశ్వరి, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు అందరకి ఆహ్వానిస్తున్నామని, వారి చేతులు మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరగుతుందన్నారు. తన మీద అభిమానంతో తెలుగు దేశం నాయకులు తన ఫొటోతో ప్లక్సీ లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. 2019 లో రాజకీయ పరిణామాలు వలన తనతో పాటుగా దాసరి జై.రమేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళామని తెలిపారు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టిలో తమకు సభ్యత్వం కూడా లేదన్నారు. ఎన్నికల తరువాత వైఎస్ఆర్ సీపీలో ఎటువంటి కార్యక్రమాల్లో కూడ పాల్గొనలేదన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండాలా లేదా అనేది సోదరుడు జై రమేష్ తో కలసి ఆలోచన చేస్తామన్నారు దాసరి బాలవర్ధనరావు. తెలుగు దేశం పార్టీ నేతలు గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల పైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. రాష్ట్రంలో అధికారంలోకి రావటంతో పాటుగా గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల్లో తిరిగి పార్టీ జెండాను ఎగర వేయాలన్నదే లక్ష్యంగా కనిపిస్తున్నారు. ప్రస్తుతం గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల్లో ఉన్న శాసన సభ్యులు వల్లభనేని వంశీ, కొడాలి నానిలను ఎట్టి పరిస్దితుల్లో ఓడించటమే లక్ష్యంగా తెలుగు దేశం ప్రయత్నాలు మెదలుపెట్టింది.

అందులో భాగంగానే గన్నవరానికి చెందిన మాజీ నేతలను తిరిగి పార్టిలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించటంతో పాటుగా, పార్టీకి గెలిపించటమే అంతిమ లక్ష్యంగా పెట్టుకుంది. దాసరి బాలవర్ధనరావు, దాసరి జైరాం రమేష్ ఇద్దరు కీలక నేతలు గతంలో తెలుగు దేశం పార్టిలో గన్నవరం నుండి కీలకంగా వ్యవహరించారు. అయితే కాలక్రమంలో ఇరువురు నేతలు, పార్టీని వీడి దూరం అయ్యారు. ఇప్పుడు తిరిగి ఆ ఇద్దరు నేతలను పార్టిలోకి తీసుకువచ్చి, కార్యకలాపాలను వేగవంతం చేస్తోంది తెలుగు దేశం. గన్నవరం, గుడివాడలో తెలుగు దేశం తిరిగి విజయం సాధించేందుకు అవసరం అయిన అన్ని వనరులను సమీకరిస్తున్నారు. అందులో భాగంగానే నందమూరి, నారా ఫ్యామిలీలను ఈ నియోజకవర్గంలో జరిగే ఎన్టీఆర్ మందిరం ప్రారంభానికి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, గుడివాడ శాసన సభ్యుడు కొడాలి నాని, నందమూరి, నారా కుటుంబాల మధ్య విభేదాలపై ఇష్టానుసారంగా కామెంట్స్ చేసిన నేపథ్యంలో ఆరెండు కుటుంబాలు, పార్టీ తరపున ఒకే వేదిక పైకి తీసుకువస్తే, మొత్తం వ్యవహారం టీడీపీకి అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు.

## ప్రకాశంలో బాలినేని మౌనవ్రతం...



ఒంగోలు, ఏప్రిల్ 18,ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలకు గాను వైసీపీ గెలుచుకుంది 8 మాత్రమే. అంటే ప్రకాశం జిల్లాలో వైసీపీకి టీడీపీ గట్టి పోటీ ఇవ్వలేకపోయినా తన ఉనికి మాత్రం చాటుకుంది. ఆ తర్వాత కరణం బలరాం వంటివారు వైసీపీవైపు వెళ్లినా.. ఇప్పటికా అక్కడ వైసీపీకి క్లీన్ స్వీప్ చేసేంత బలం లేదనేది బహిరంగ రహస్యమే. దానికి తోడు వైసీపీలోనే వర్గ పోరు ముదిరిపోయింది. ప్రకాశం జిల్లాకి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి పెద్ద దిక్కుగా ఉన్నా.. ఇప్పుడు ఆయనతోనే అసలు సమస్య మొదలైంది. మార్కాపురంలో సీఎం జగన్ సభ తర్వాత బాలినేని అలకపాన్పు ఎక్కారు. ఓబీసీ నేస్తం నిధుల్ని బాలినేని చేతులమీదుగానే విడుదల చేసినా ఆయన అలక తీరలేదు. ప్రస్తుతం ఆయన పార్టీపై గుర్రుగానే ఉన్నారు. ఇటీవల మా నమ్మకం నువ్వే జగన్ రివ్యూ మీటింగ్ లో బాలినేని అసలు మైక్ పట్టుకుని మాట్లాడనే లేదు. దీంతో ఆయన వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మార్కాపురం సభకు సీఎం జగన్ వచ్చే సమయంలో హెలిప్యాడ్ వద్దకు బాలినేని వాహనాన్ని వెళ్లనీయకపోవడంతో అసలు గొడవ మొదలైంది. దీని వెనక ఎవరున్నారు, ఎవరి ప్రోత్సాహం వల్ల బాలినేనిని సదరు సీఐ అడ్డుకున్నారనే విషయంలో ఇంకా క్లారిటీ లేదు. కానీ బాలినేని మాత్రం, తన సొంత జిల్లాలో తనను ఎవరో తక్కువచేసి చూస్తున్నారని రగిలిపోతున్నారు. అందుకే ఆయన తాజా ప్రెస్ మీట్ లో అసలు మైక్ ముట్టుకోలేదు. సహజంగా పక్క జిల్లాల వ్యవహారాలను కూడా బాలినేని చక్కబెడుతుంటారు. ఆయన సమన్వయకర్త బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. అలాంటి ఆయన.. ఇప్పుడు సొంత జిల్లా విషయంలోనే అలిగి ఉన్నారనే విషయం అధిష్టానానికి కూడా తలనొప్పిగా మారింది. జిల్లాలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంపై సమీక్ష, విలేకరుల సమావేశాన్ని ఒంగోలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బాలినేని కూడా హాజరయ్యారు కానీ మాట్లాడకుండానే వెనుదిరిగారు. సమీక్షకు జిల్లాలోని ఎమ్మెల్యేలంతా హాజరు కావాల్సి ఉన్నా.. మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి రాలేదు. మార్కాపురం సీఎం సభ విషయంలో జరిగిన గందరగోళం తర్వాత ఆయనతో కలిసేందుకు బాలినేని ఇష్టపడలేదని, అందుకే జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సమావేశానికి ఆయన రాలేదని అంటున్నారు. గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, సంతనూతలపాడు, దర్శి ఎమ్మెల్యేలంతా ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. వీరిలో కొంతమంది వ్యక్తిగత పనులున్నాయని చెప్పి అనుమతి తీసుకున్నా, మరికొందరు కావాలనే ఈ కార్యక్రమానికి రాలేదని చెప్పుకోవాలి. దీనికి కారణం కూడా బాలినేని మార్కాపురం ప్రోటోకాల్ గొడవేనని తెలుస్తోంది. పోనీ బాలినేని హాజరైనా, ఆయన మాట్లాడారా అంటే అదీ లేదు. ఆయన కూడా సైలెంట్ గా ఉండటంతో జిల్లా మంత్రి హోదాలో ఆదిమూలపు సురేష్ ఏదో మాట్లాడేసి వెళ్లిపోయారు. ప్రాంతీయ సమన్వయ కర్తగా ఉన్న బాలినేని సైలెంట్ గా ఉండటం చర్చనీయాంశమైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో ఇప్పటికే వైసీపీ ఇన్ చార్జ్ లను పెట్టింది. చీరాలలో కరణం బలరాం వైసీపీలో చేరి ఆయనే అక్కడ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే ఇన్ చార్జ్ ల వ్యవహారం కొంతమంది స్థానిక నేతలకు మింగుడు పడటంలేదు. ఈ పంచాయితీలు చేయడానికి బాలినేని ప్రయత్నించినా కొన్నిసార్లు సాధ్యపడలేదు. అందులోనూ ఇప్పుడు ఆయనకు సొంత సమస్యే చికాకు పెడుతోంది. సొంత జిల్లాలో బాలినేనికి అవమానం అంటూ సోషల్ మీడియా హోరెత్తిపోయే సరికి ఆయనకు ఏం చేయాలో తెలియడంలేదు. అందుకే కొన్నాళ్లు ఆయన మౌన వ్రతం పాటించినట్టు ఉన్నారు.

## విశాఖ... హాట్ గురూ...



విశాఖపట్టణం, ఏప్రిల్ 18,తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్నారు. ఈ క్రమంలో ఏపీ వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం, మంగళవారం ఏపీలోని పలు మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు ఉంటాయని.. ప్రజలను హెచ్చరించింది. ప్రజలు అవసరమైతేనే బయటకు వెళ్లాలి.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండీ సూచించింది. అయితే విశాఖ నగరంపై ఉప్పు మేఘం కమ్మేసింది. కోస్టల్ బ్యాటరీ నుంచి వైఎంసీఏ వరకు దట్టమైన తేమ గాలులు అల్లుముకున్నాయి. ఎటు చూసినా ఇదే వాతావరణం కనిపిస్తోంది. దీనికి సముద్ర ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగడమే కారణం అంటున్నారు నిపుణులు. ఏటా మే నెల మధ్యలో ఇటువంటి వాతావరణం వుంటుంది. అయితే, ఉత్తరాంధ్రలో ప్రస్తుతం అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తీవ్ర వడగాలులు వీస్తున్నాయి. విశాఖ నగరం పగలంతా హీట్ ఐలాండ్ ను తలపిస్తోంది. ఉదయం, సాయంత్ర దట్టమైన తేమగాలులు వీస్తున్నాయి. ఇది అసాధారణమైన పరిణామం కాకపోయినప్పటికీ సమ్మర్ తీవ్రత ఎంత స్థాయిలో పెరిగిందో గుర్తించవచ్చంటున్నారు వాతావరణ నిపుణులు. ఈ ఏడాది ఎలినినో కండిషన్స్ వస్తాయనే అంచనాలకు తగ్గట్టుగానే తీవ్ర ఎండలు, ఉక్కపోతలు ఇబ్బంది కరంగా మారాయి. దీంతో విశాఖ వాసులు అధికంగా నమోదవుతున్న ఎండలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 11 దాటితే ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. అవసరమయితేనే బయటకు వస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో 39 డిగ్రీల నుంచి 42 డిగ్రీలకు పైగా ఎండ తీవ్రత చేరుకుంది. బెజవాడ, రాజమండ్రి, గుంటూరు, తిరుపతి, విశాఖలో విపరీతంగా వేడిమి పెరుగుతున్నాది. వడగాలుల తాకిడితో ఏపీలోని 100కి పైగా మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ దెబ్బకి 12 గంటల లోపే నగర వాసులు ఇళ్లకు చేరుతున్నారు. దీంతో నగరాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి మరింతగా ఎండ తీవ్రత పెరగనున్నది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే ముందు తగిన జాగ్రత్త చర్యలతో బయటకు రావాలని ఎఓఆ సూచించింది. మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే చాలా మంది భయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక మండలాల్లో ఎండలు తీవ్రంగా ఉన్నట్లు ఏపీ వాతావరణశాఖ తెలిపింది. తాజాగా భారత వాతావరణ కేంద్రం ఏపీ ప్రజలను అలర్ట్ చేసింది. రాష్ట్రంలో చాలా మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7, అనకాపల్లిలో 13, తూర్పుగోదావరిలో 10, ఏలూరులో 1, గుంటూరులో 6, కాకినాడలో 16, కోనసీమలో 6, కృష్ణాజిల్లాలో 2, ఎన్టీఆర్ జిల్లాలో 6, పార్వతీపురంమన్యంలో 7, శ్రీకాకుళంలో 13, విశాఖపట్నంలో 3, విజయనగరంలో 24 మండలాల్లో వడగాల్పులు ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. అనకాపల్లిలో 10, కాకినాడలో 2, ఎన్టీఆర్ లో 2 మండలంలో తీవ్రమైన వడగాల్పులు నమోదవుతున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ వాతావరణ శాఖ తెలిపింది.ఎండ వేడిమి తట్టుకోలేక నానా అవస్థలు పడుతున్నారు.. పగలు ఎండలు, రాత్రి తేమగాలులతో ఇబ్బందులు పడుతున్నారు. అయితే వాతావరణ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. అనవసరంగా ఇళ్ల నుంచి బయటకు రావొద్దని తెలిపింది.

## సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్

విజయవాడ, ఏప్రిల్ 18, ఏపీలోని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రొబేషన్ ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2020 నోటిఫికేషన్‌లో ఎంపికైన సిబ్బందికి పొబ్రేషన్ ఇస్తున్నట్లు ప్రభుత్వం సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శాఖాపరమైన పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతోపాటు, రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి ప్రొబేషన్ వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 1 నుంచి వారికి కొత్త పే స్కేళ్లు వర్తిస్తాయని గ్రామ, వార్డు సచివాలయాల శాఖ తెలిపింది. ప్రొబేషన్ ద్వారా సచివాలయ ఉద్యోగాలకు భద్రత ఏర్పడినట్టయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే సచివాలయ సిబ్బంది నియామకాలు చేపట్టిన సంగతి తెలిసిందే. సచివాలయ సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించే ప్రొబేషన్ డిక్లరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో మొత్తం 19 రకాల కేటగిరీ ఉద్యోగులు పని చేస్తుండగా, ప్రొబేషన్ ఖరారైన గ్రేడ్?5 పంచాయతీ సెక్రటరీలు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల పే?స్కేలును రూ.23,120 ? 74,770గా నిర్ధారించారు. వీరి వేతనం డీఏ, హెచ్ఆర్ఏ కలుపుకుని రూ.29,598 ఉంటుందని అధికార వర్గాలు వెల్లడించాయి. మిగిలిన 17 రకాల కేటగిరి ఉద్యోగుల పే?స్కేలును రూ. 22,460? 72,810గా నిర్ధారించారు. అంటే, ఆ కేటగిరి ఉద్యోగుల డీఏ, హెచ్ఆర్ఏ కలుపుకొని రూ.28,753 ఉంటుంది. నిబంధనల ప్రకారం రెండేళ్ల సర్వీసు పూర్తి, డిపార్టెంట్ టెస్టు ఉత్తీర్ణత, ఎటువంటి నేర చరిత్ర లేదన్న పోలీసు రిపోర్టులకు అనుగుణంగా జిల్లాల కలెక్టర్లు ప్రొబేషన్ ఖరారుకు అర్హులైన ఉద్యోగుల జాబితాలను సిద్ధం చేశారు. ఇందుకు అనుగుణంగా 19 రకాల కేటగిరి ఉద్యోగులకు సంబంధించి ఆయా జిల్లాల్లో కేటగిరీ వారిగా అర్హుల పేర్లతో కూడిన జాబితాలతో వేర్వేరుగా ప్రొసీడింగ్స్ జారీ చేశారు.

## ఉదయగిరిపై మేకపాటి ఫ్యామిలీ గురి

నెల్లూరు, ఏప్రిల్ 18, ఏపీలో నలుగురు ఎమ్మెల్యేలను వైసీపీ సస్పెండ్ చేసింది. ఆ నాలుగు చోట్ల మూడింటిలో నియోజకవర్గ ఇన్ చార్జ్ లు ఉన్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గానికి మాత్రం ఇన్ చార్జ్ ని ప్రకటించే విషయంలో ఎందుకో వైసీపీ అధిష్టానం వెనకాడుతోంది. ఉండవల్లి శ్రీదేవి విషయంలో చాన్నాళ్ల ముందే అక్కడ డొక్కా మాణిక్య వరప్రసాద్ ని ఇన్ చార్జ్ గా పెట్టారు. తర్వాత మరో ఇంచార్జిని కూడా నియమించారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే అక్కడ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి విమర్శలు చేసిన రెండోరోజే ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఇన్ చార్జ్ గా పెట్టారు. మరి ఉదయగిరిలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి విషయంలో జగన్ ఎందుకు ఆలోచిస్తున్నారు. చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి రోజులు గడుస్తున్నా అక్కడ ఇన్ చార్జ్ ను ఇంకా నియమించలేదు. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి సహా.. ఉదయగిరి నియోజకవర్గానికి ఇన్ చార్జ్ లు గా చాలామంది పేర్లు పరిశీలించింది వైసీపీ అధిష్టానం. వారిలో వంటేరు పేరు దాదాపుగా ఫైనల్ అయినట్టే అనుకున్నారు. రేపో మాపో ప్రకటన ఉంటుంది అనుకుంటున్న సమయంలో బ్రేక్ పడింది. అసలు ఉదయగిరి విషయంలో వైసీపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సైలెంట్ గా ఉంది. ఇప్పటికే చాలామంది ఆశావహులు తాడేపల్లి వెళ్లి తమ పేర్లు పరిశీలించాలని కోరుతున్నారు. చంద్రశేఖర్ రెడ్డిని ఢీకొంటామని, టీడీపీని చిత్తు చిత్తు చేస్తామని అంటున్నారు. కానీ కుదరడంలేదు, ఉదయగిరి ఇన్ చార్జ్ విషయంలో వైసీపీ వేచి చూసే ధోరణిలోనే ఉంది. ఇంచార్జ్ నియామకం అసలు కారణం మేకపాటి కుటుంబం. నెల్లూరు జిల్లాలో మేకపాటి కుటుంబానికి రెండు సీట్లు ఆనవాయితీగా వస్తున్నాయి. 2014లో మేకపాటి రాజమోహన్ రెడ్డి ఎంపీగా ఉండగా, ఆయన తనయుడు మేకపాటి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్నారు. 2019లో మేకపాటి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యేగా తిరిగి గెలిచారు, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి గెలిచారు. సో.. మళ్లీ ఆ కుటుంబానికి రెండు సీట్లు వచ్చాయి. గౌతమ్ రెడ్డి అకాల మరణం తర్వాత ఆయన సోదరుడు విక్రమ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఆ కుటుంబానికి రెండు సీట్లు కంటిన్యూ అయ్యాయి. ఇప్పుడు సడన్ గా ఉదయగిరి నుంచి చంద్రశేఖర్ రెడ్డిని బయటకు పంపిస్తే లెక్క తేడా వచ్చేసింది. ఉదయగిరి నియోజకవర్గాన్ని వేరెవరికి కేటాయించినా మేకపాటి హవా తగ్గిపోతుంది. అందుకే ఉదయగిరి సీటు కూడా ఆ కుటుంబానికే ఉండాలనే వ్యూహ రచన మొదలైంది. ఇటీవల మేకపాటి రాజమోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా ప్రెస్ మీట్ పెట్టి చంద్రశేఖర్ రెడ్డిని చెడామడా తిట్టేశారు. అదే రోజు ఆయన చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె రచనా రెడ్డి పేరు తెరపైకి తెచ్చారు. రచనా రెడ్డి ఆదాల ఇంటి కోడలు కావడంతో జగన్ అంగీకరిస్తారని భావిస్తున్నారు. ఉదయగిరి సీటు రచనా రెడ్డికి ఇచ్చేలా, ఇన్ చార్జ్ గా ఆమెను ప్రకటించాలన్నారు రాజమోహన్ రెడ్డి. కుదరకపోతే, మరో సోదరుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఇన్ చార్జ్ పదవి ఇవ్వాలని అంటున్నారు. ఇటీవల సీఎం జగన్ ని మేకపాటి కుటుంబం కలసి వచ్చింది. ఇదే విషయంలో వారు జగన్ కి తమ అభ్యర్థన తెలియజేశారని అంటున్నారు. ఉదయగిరిలో చంద్రశేఖర్ రెడ్డిని బయటకు పంపించినా.. టికెట్ మాత్రం తమ కుటుంబంలో మరొకరికి ఇవ్వాలని వారు జగన్ పై ఒత్తిడి తెస్తున్నారు. అందుకే ఆ నియోజకవర్గ ఇన్ చార్జ్ ప్రకటన అనూహ్యంగా వాయిదా పడుతోంది.

## వివాదంలో కనకదుర్గప్రభ

విజయవాడ, ఏప్రిల్ 18,మ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ.. చాల పెద్దమ్మ.. కనకదుర్గమ్మ ఆలయం ఎప్పుడూ వివాదాల్లో ఉంటుంది. అధికారుల తీరు వల్ల భక్తులకు అనేక ఇబ్బందులు కలుగుతుంటాయి. తాజాగా ఓ మేగజైన్ కథనం వివాదానికి ఆజ్యం పోసింది. అద్వైత వేదాంత సిద్ధాంతాన్ని ఏకీకృతం చేసిన భారతీయ తత్వవేత్త, వేదాంతవేత్త అయిన ఆది శంకరాచార్యులు గురించి ప్రచురించిన కథనం ఆధ్యాత్మిక వర్గాలను ఆగ్రహానికి గురిచేస్తోంది. ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీకనకదుర్గ గుడి ఆధ్వర్యంలో శ్రీకనకదుర్గ ప్రభ మాసపత్రిక ప్రచురించబడుతుంది. ఈ మాసపత్రికకు దుర్గగుడిలోని ఉద్యోగి ఎడిటర్ గా విధులు నిర్వర్తిస్తాడు. ఆలయంలో పనిచేస్తున్న గంగాధర్ ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రచురించిన పుస్తకంలో ఆది శంకరాచార్యులు గురించి కథనం వ్రాసారు.. ఈ కథనం ఇప్పుడు దుమారం రేపుతుంది. ఆది శంకరాచార్యులు గోదావరి నదీతీర ప్రాంతపర్యటనలో శంకరులు సంచారం చేసినప్పుడు మీరు ఎవరు? మీ పుట్టుపూర్వోత్తరాలు ఏంటి ? అని కొందరు అడిగిన సమయంలో శంకరులు తన పేరు శంకరాచార్య, త్వష్ట విశ్వబ్రాహ్మణ వంశంలో జన్మించాను అంటూ ఈ విధంగా సమాధానం చెప్పారని విదేశీయుడైన రచయిత శంకర విజయలో అల్ఫ్రెడ్ ఎడ్వర్ట్ రాబర్ట్స్ తెలియజేశారంటూ ప్రచురించారు. బ్రాహ్మణ వంశానికి చెందిన శంకరాచార్యులను విశ్వబ్రాహ్మణ వంశానికి చెందిన వారిగా ప్రచురించడంపై ఆధ్యాత్మిక వర్గాలు మండిపడుతున్నాయి.

# ఏపీ తెలంగాణ మధ్యలో పవన్

విజయవాడ, ఏప్రిల్ 18, తెలంగాణ మంత్రి హరీశ్ రావు వర్సెస్ ఏపీ మంత్రుల మధ్య మాటల తూటాలు ఇంకా పేలుతూనే ఉన్నాయి. ఈ సమయంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. విమర్శలు, ప్రతి విమర్శలు హద్దులు దాటి పోతున్నాయన్న పవన్ కల్యాణ్.. తెలంగాణ ప్రజల్ని నిందించిన ఏపీ మంత్రులు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీని ఉద్దేశించి ఎవరేమన్నా వదిలేయాలా? అయినా పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్‌పై కొత్తగా ఈ ప్రేమ ఎందుకు పుట్టిందో అంటూ వైసీపీ నాయకులు సరికొత్త డౌట్ వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తన వ్యాఖ్యలకు కట్టుబడే ఉంటానని స్పష్టం చేశారు తెలంగాణ మంత్రి హరీష్‌రావు.ఇరు రాష్ట్రాల మంత్రులు మధ్య మాటల మంటలు కొనసాగుతుండగానే సీనులోకి ఎంట్రీ ఇచ్చిన పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో సరికొత్త మలుపు తిరిగింది. తెలంగాణ ప్రజలు, ప్రాంతం, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ మంత్రులు స్పందించిన తీరు అభ్యంతరకరంగా ఉందన్న పవన్ కళ్యాణ్.. మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. నేతలు వేరు ప్రజలు వేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్న పవన్.. మంత్రులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణను, అక్కడి ప్రజలను ఏపీ మంత్రులు ఎవరూ ఏమీ అనలేదంటున్న వైసీపీ.. ప్యాకేజీ కోసం పవన్ బురద జల్లుతున్నారంటోంది. ఏపీ మంత్రులనుద్దేశించిన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని వెంటనే పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలంటున్నారు వైసీపీ నేతలు. గతంలో చంద్రబాబు, లోకేష్‌లను విమర్శిస్తే బయటకొచ్చిన పవన్ కల్యాణ్‌కు.. బీఆర్ఎస్ పట్ల కొత్తగా ఈ ప్రేమ ఏంటో అర్థం కావడం లేదన్నారు పేర్ని నాని.జనసేన-వైసీపీ మధ్య మాటలతూటాలు పేలుతుండగానే మళ్లీ తెలంగాణ మంత్రి హరీష్‌రావు మరోసారి స్పందించారు. లోక్‌సభ నుంచి బయటకు పంపి రాష్ట్రాన్ని విడదీస్తే ఏడుపొచ్చి 11రోజులు అన్నం మానేశాననంటూ పవన్ గతంలో చెప్పిన వీడియోలను పేర్ని నాని ప్రదర్శించారు. టిఆర్ఎస్ వారి మీద ఈగ వాలనివ్వకుండా పవన్



బయటకొచ్చాడని, తెలంగాణ మంత్రుల మీద మాట పడనివ్వకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. పవన్ కొత్త బంధానికి కారణం ఏమిటో చెప్పాలన్నారు.కొత్త బంధం రాకముందు పవన్ ఏమి మాట్లాడారో గుర్తు చేసుకోవాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు బానిసలా అని నిలదీసిన పవన్, తెలంగాణ వారితో తిట్టించుకుంటూ ఉండాలా అని నిలదీయడం గుర్తు లేదా అన్నారు. తెలంగాణకు చెందిన మంత్రి రాజకీయ ఉపన్యాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, ఏపీలో పుట్టిన ప్రతి ఒక్కరికి కన్నతల్లిలాంటి రాష్ట్రాన్ని అవమానిస్తే పవన్ ఎందుకు స్పందించలేదన్నారు.ఆంధ్రప్రదేశ్ కేవలం రాజకీయ అవసరాలకు, లాభాలకు మాత్రమే పరిమితమా అని పేర్ని నాని నిలదీశారు. వ్యాపారం, ఆస్తులు తెలంగాణలో ఉన్నందున తెలంగాణ నాయకులకు లొంగిపోయారా, లేకుంటే ఏదైనా కొత్త బంధం ఏర్పడిందా అని ప్రశ్నించారు. తెలంగాణ నాయకులు ఏపీని అవమానించేలా మాట్లాడితే, దానికి ప్రతిస్పందనగా ఆంధ్రా మంత్రులు మాట్లాడితే, దానిని వారిని అవమానించడం ఎలా అవుతుందని ప్రశ్నించారు.ఏదో లాభాన్ని పొందాలనే తప్పుడు ఆలోచనలో పవన్ కళ్యాణ్ ఉన్నారని పేర్ని నాని ఆరోపించారు. తెలంగాణ మంత్రి మాట్లాడినది.. వేరే ఇది అని ఎలా చెబుతారని ప్రశ్నించారు. తెలంగాణ మంత్రి తరపున వకాల్తా పుచ్చుకుని, కిరాయి మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బొత్సకు, మిగిలిన రాజకీయ నాయకులకు హైదరాబాద్‌లో వ్యాపారాలు అవసరం లేదా అని పవన్ ప్రశ్నించడంపై నాని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబును ఏమైనా అంటే బయటకు వస్తాడని, లోకేష్‌ను అంటే వస్తాడని, ఇప్పుడు తెలంగాణ మంత్రుల తరపున బయటకొచ్చాడని ఎద్దేవా చేశారు. పవన్‌కు బీజేపీతో బంధం ఉందో లేదోనని ప్రశ్నించారు. ఇటీవల సింగపూర్ నుంచి చుట్టాలు వస్తే వారిని కలవడం కోసం వెళ్లి సందట్లో సడేమియాలా బీజేపీ నాయకుల్ని కలవడానికి ఐదు రోజులు ఢిల్లీలో ఉన్నారన్నారు.అంతకు ముందు వైసీపీ నేతల్ని ప్రశ్నిస్తూ పవన్ ఓ వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ జాతిని, సమాజాన్ని తిడుతుంటే వైసీపీ పెద్దలు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తూ.. అందరినీ కంట్రోల్ చేయాల్సి బాధ్యత సీఎం జగన్ పై లేదా అని నిలదీశారు. తెలంగాణ ప్రజలను తిట్టటం.. ప్రాంతాన్ని విమర్శించటం సరి కాదన్నారు. ఏపీ మంత్రులు, నేతలకు తెలంగాణలో వ్యాపారాలు లేవా అని ప్రశ్నించారు. బొత్సా లాంటి వారికి తెలంగాణలో మొన్నటి వరకు కేబుల్ వ్యాపారాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాజకీయ విమర్శలు మాత్రమే ఉండాలని, ప్రజలను లాగొద్దని.. ఇదే జనసేన విధానం అన్నారు.ఏపీ ప్రజలను ఏమీ అనలేదని.. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి మాత్రమే ప్రస్తావించినట్టు స్పష్టత ఇచ్చారు. ఏమీ అనకపోయినా కొంత మంది నాయకులు ఎగిరెగిరి పడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. చేతనైతే ఏపీకి హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం పోరాడాలని సూచించారు. తెలుగురాష్ట్రాల మధ్య రాజుకున్న అగ్గి క్రమంగా అన్ని పార్టీలకు సెగ తాకుతోంది. మరి ఇంకా ఎలాంటి మలుపుతు తిరుగుతుందో చూడాలి.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

-నేడు ఆయన వర్ధంతి

గౌతు లచ్చన్న భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు.



తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరా గాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసానిలతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది.ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

## గొర్రెల పెంపకం లాభదాయకంగా మారుస్తాం

ఆలూరు ఆలూరు నియోజకవర్గం పల్లెదొడ్డి గ్రామంలో మహిళా రైతు నాగమ్మ నిర్వహిస్తున్న గొర్రెల ఫామ్ ని నారా లోకేష్ మంగళవారం పరిశీలించారు. రైతు నాగమ్మ, భర్త కృష్ణన్న గౌడ్ తో మాట్లాడి గొర్రెల పెంపకం లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండేళ్లుగా షెడ్ ఏర్పాటు చేసుకొని గొర్రెల ఫామ్ నిర్వహిస్తున్నాం. షెడ్ నిర్మాణానికి రెండున్నర లక్షల ఖర్చు అయ్యింది. మొదటి ఏడాది 50 గొర్రెల తో ఫామ్ ప్రారంభించాం. రెండేళ్ల లో రెండు లక్షల నష్టం రావడంతో ప్రస్తుతం 30 గొర్రెలు మాత్రమే పెంచుతున్నాం. ఏడాదికి మేత, దాణా, మందులు, ఇతర ఖర్చులు సుమారుగా రెండు లక్షలు అవుతుంది. ఇంత కష్టం చేస్తే రోజు కూలీ మాత్రమే మిగులుతుంది. ప్రభుత్వం నుండి షెడ్ నిర్మాణం, మేత, దాణా, మందులు కొనడానికి ఎటువంటి సహాయం, సబ్సిడీలు రావడం లేదు అంటూ మహిళా రైతు నాగమ్మ కన్నీరు పెట్టుకున్నారు. లోకేష్ మాట్లాడుతూ అధైర్య పడొద్దు అంటూ నాగమ్మ కు ధైర్యం చెప్పారు. అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రానికి ఎంత ప్రమాదమో కళ్లారా చూస్తున్నాను. గొర్రెల పెంపకం కోసం టిడిపి పాలనలో అనేక చర్యలు తీసుకున్నాం. గొర్రెలు కొనడానికి సబ్సిడీ రుణాలు అందించాం. మేత, దాణా, మందులు అన్ని సబ్సిడీ ధర కి అందించాం. ఇప్పుడు జగన్ ప్రభుత్వం గొర్రెల పెంపకానికి ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వడం లేదు. టిడిపి హయాంలో షెడ్ల నిర్మాణానికి సబ్సిడీ రుణాలు అందించాం. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి మినీ గోకులంలు ఏర్పాటు చేశామని అన్నారు.కనీసం గొర్రెల పెంపకం కోసం తాగునీరు అందించలేని పరిస్థితి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సబ్సిడీ తో షెడ్లు నిర్మాణం కోసం రుణాలు అందించి గొర్రెల ఫామ్ నిర్వహణ కు సహకారం అందిస్తాం. మందులు, ఫీడ్ అన్ని తక్కువ ధరకు అందించి గొర్రెల పెంపకంలో రైతులకి లాభం వచ్చేలా చేస్తాం అంటూ దైర్యం చెప్పారు.

# వివేకా కేసు క్లైమాక్స్ తో వేడెక్కిన రాజకీయం

కడప, ఏప్రిల్ 18, వైఎస్ భాస్కర్ రెడ్డి అరెస్ట్‌తో ఏపీ రాజకీయాలు వేడెక్కాయి. ఆదివారం ఉదయం పులివెందుల భాకరాపురంలో భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత పరిణామాలు వేగంగా మారిపోయాయి. తాజా పరిణామాలు, సిబిఐ దూకుడుతో ముఖ్యమంత్రి తన పర్యటన రద్దు చేసుకున్నారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ అనివార్యమైతే రాజకీయంగా అది వైఎస్సార్సీపీకి ఇబ్బందికరం అవుతుంది.వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారిని సుప్రీం కోర్టు ఉత్తర్వులతో మార్చడంతో ఊపిరి తీసుకున్న వైసీపీ నాయకులకు ఆ సంతోషం ఎక్కువ రోజులు మిగల్లేదు. వివేకా హత్య కేసు లో అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితులు హత్యకు ముందు తర్వాత భాస్కర్ రెడ్డి నివాసంలో ఉన్నట్లు సాంకేతిక ఆధారాలను సిబిఐ సేకరించింది. హత్య తర్వాత మృతదేహానికి ఉన్న గాయాలను కడిగేసి కట్లు వేసి గుండెపోటుగా ప్రచారం చేయడం వెనుక కీలక పాత్ర పోషించింది ఎవరనేది దర్యాప్తులో వెల్లడైంది. ఈ పరిణామాలు అన్నింటిలో ఎంపీ అవినాష్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు రావడంతో రాజకీయంగా దుమారం రేగింది.వివేకా హత్య కేసు దర్యాప్తు ఏకపక్షంగా సాగుతోందని అవినాష్ రెడ్డి మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. హత్యకు పాల్పడిన నిందితుల్లో ఒకరి వాంగ్మూలం ఆధారంగా కేసు విచారణ జరుగుతోందని, వివేకా మరో మహిళను వివాహం చేసుకోవడం, ఆస్తుల వ్యవహారం నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందని అవినాష్ ఆరోపిస్తున్నారు. వివేకా కుమార్తె భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్రను విచారించాలని పలు సందర్భాల్లో పేర్కొన్నారు. తాజాగా హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో సైతం సునీతకు వివేకా రెండో భార్యకు మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందని ఆరోపించారు. వివేకా హత్య కేసులో తనకు ఎలాంటి సంబంధం లేదని ముందస్తు బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు.వివేకా హత్యకు సునీతతో రెండో భార్యకు తలెత్తిన విభేదాలే కారణమని అవినాష్ రెడ్డి ఆరోపించారు. రెండో భార్య షమీమ్‌కు ఆర్థిక భరోసా కల్పించేందుకు వివేకా నిర్ణయించడం, కుమారుడికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో అడ్మిషన్ ఇప్పించడం, స్కూల్ పరిసర ప్రాంతాల్లో విల్లాను కొని ఆ కుటుంబాన్ని అక్కడకు తరలించడం వంటివి చేయాలని నిర్ణయించుకోవడంతో సునీత కక్ష పెంచుకున్నారని అవినాష్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే హత్య జరిగిందని, అందులో తమ ప్రమేయం ఏమి లేదని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో అవినాష్ పేర్కొన్నారు.వివేకా కుమార్తె సిబిఐ, స్థానిక ఎమ్మెల్సీ, ప్రతిపక్ష నాయకుడి సహాయంతో వివేకా హత్య కేసులో తనను ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని అవినాష్ ఆరోపిస్తున్నారుమరోవైపు వివేకా హత్య కేసులో వైఎస్ భాస్కర్ రెడ్డిని సిబిఐ అరెస్ట్ చేయడంతో సమస్య నుంచి గట్టెక్కడానికి పొలిటికల్ ఫిక్సర్లను ఆశ్రయించారని జోరుగా ప్రచారం జరుగుతోంది. మైసూరు సమీపంలో చామనగిరి ప్రాంతానికి చెందిన బ్లాక్ స్టోన్ కాంట్రాక్టర్, ఆస్ట్రాలజర్ ఆదివారం ప్రత్యేక విమానంలో విజయవాడ వచ్చినట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.కర్ణాటకలో హై ప్రొఫైల్ ఆస్ట్రాలజర్‌గా గుర్తింపు పొందిన సదరు వ్యక్తిని తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ సహకారంతో విజయవాడ తీసుకొచ్చినట్లు చెబుతున్నారు. హై ప్రొఫైల్ లాబీయిస్ట్‌గా పేరొందిన సదరు వ్యక్తి సహకారంతో ప్రస్తుత పరిణామాల నుంచి గట్టెక్కే ప్రయత్నాలు జరుగుతున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది.ఏపీకి చెందిన ప్రముఖ కాంట్రాక్టు సంస్థకు చెందిన ఎండి ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరిసు _న్నట్లు చర్చ జరుగుతోంది. సదరు కాంట్రాక్టరు కుటుంబంలో తలెత్తిన వివాదాల నేపథ్యంలో గతంలో ఉన్న విభేదాలను పక్కన పెట్టి ముఖ్యమైన వారికి దగ్గరైనట్లు చెబుతున్నారు. ఈ కేసు వ్యవహారంలో మున్ముందు తలెత్తే పరిణామాల తీవ్రతతను గణనీయంగా తగ్గించేందుకు లాబీయిస్టుల సహకారంతో ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెబుతున్నారు.మరోవైపు వివేకా హత్య కేసు నీరుగార్చే క్రమంలో కొంతమంది ప్రత్యేక విమానంలో ఆదివారం ఉదయం విజయవాడకు వచ్చి తిరిగి సాయంత్రం హైదరాబాద్ వెళ్లిపోయారంటూ ఫ్లైట్ రాడార్ చిత్రాలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

## అగ్ని ప్రమాదాల పై అవగాహన

బద్వేలు అగ్నిమాపక వారోత్సవాల సంధర్భముగా ఐదవ రోజు బుధవారం పోరుమామిళ్ళ కేంద్రాధికారి శ్రీ యల్ వసంత నాయక్ వారి అధ్వర్యం లో సిబ్బంది మరియు వాహనంతో బయలుదేరి పోరుమామిళ్ల పట్టణం లోని బాష ఇండియన్ గ్యాస్ గోడన్ నందు పనిచేస్తున సిబ్బందికి మరియు బాలాజీ హెచ్.పి.పెట్రోల్ బంక్ నందు సిబ్బందికి చుట్టు పక్కల ప్రజలకు అగ్నిప్రమాధాలు గ్యాస్ ఆయిల్ అగ్నిప్రమాదాలు ఎలా జరుగుతాయి, నియంత్రణకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే వాటి గురించి వివరంగా తెలియపరిచి డెమో ద్వారా గ్యాస్ సిబ్బందికి, పెట్రోల్ బంకు సిబ్బందికి అవగాహన కల్పించి, కరపత్రాలను పంచడమైనది . కార్యక్రమములో హెచ్.పి.పెట్రోల్ బంక్ డీలర్ వై. నాగ రాజు, బాష ఇండియన్ గ్యాస్ ప్రోప్రిటర్ సయద్ బి బాష అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అగ్ని ప్రమాదము జరిగిన వెంటనే 101 కి సమాచారం తెలియజేయండి

# కిం... కర్తవ్యం...



జగన్ ఆచితూచి అడుగులు

హైదరాబాద్, ఏప్రిల్ 18, జనసేనాని అనుకున్నది సాధించారా? ఏపీలో జగన్ పార్టీకి బీజేపీని దూరం చేయడం, అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చేరువ చేయడం ద్వారా ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల నివ్వను అన్న తన మాటను నిలబెట్టుకున్నారా? అంటే పరిశీలకులు ఔననే అంటున్నారు. జనసేన అధినేత తన పంతం నెగ్గించుకున్నారా? ఏపీలో జగన్ సర్కార్ ను గద్దెదించడమే లక్ష్యం అని ప్రకటించిన ఆయన అందుకోసం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనీయను అని పంతం పట్టారుబీజేపీ అగ్రనాయకత్వంతో మాట్లాడి ఒప్పిస్తానని కూడా చెప్పారు. ఈ మాట ఆయన ఎప్పుడో చెప్పారు. ఆ తరువాత పదేపదే పునరుద్ఘాటించారు. అయితే ఆయన మాటలు గాలి మూటలేనా అనిపించేలా ఇటీవలి ఆయన హస్తిన పర్యటనకు ముందు వరకూ రాష్ట్ర బీజేపీ నేతల తీరు ఉండింది. దీంతో ఏపీలో రాజకీయ సమీకరణాలపై పలు సందేహాలు ఉండేవి. ఒక వైపు ఏపీలో జగన్ సర్కార్ కు కేంద్రంలోని బీజేపీ సర్కార్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంటే.. మరో వైపు రాష్ట్రంలో ఆ పార్టీకి మిత్రపక్షంగా ఉన్న జనసేన జగన్ సర్కార్ పై నిప్పులు చెరుగుతూ ఉండేది. ఈ పరిస్థితుల్లో జనసేన, బీజేపీల మైత్రి విచ్ఛిన్నం కావడం ఖాయమన్న అభిప్రాయమే సర్వత్రా ఉండింది. ఈ నేపథ్యంలోనే పలు మార్లు జనసేనాని బీజేపీ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. మిత్రపక్షంగా ఉన్న జనసేన పార్టీని, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను బీజేపీ రాష్ట్ర నాయకత్వం కానీ, కేంద్రంలోని అగ్రనాయత్వం కానీ ఈ నాలుగేళ్లలో పెద్దగా పట్టించుకున్న దాఖలాలూ నిన్న మొన్నటి దాకా కనిపించలేదు.అయితే తాడో పేడో తేల్చుకోవడానికి అన్నట్లుగా పవన్ కల్యాణ్ ఇటీవల రెండు రోజులు హస్తిన లో మకాం వేసి మరీ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో చర్చలు జరిపి వచ్చారు. ఆ సందర్భంగా హస్తిన వేదికగా పవన్ కల్యాణ్ విలేకరులతో మాట్లాడారు. అప్పుడు కూడా పొత్తుల గురించి ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. బీజేపీ తన ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిందన్న ఒక్క మాటతో సరిపెట్టేశారు. నడ్డాతో భేటీ తరువాత సంయుక్తంగా మీడియా ముందుకు రాకపోవడం, జగన్, నాదెండ్ల ఇరువురు మాత్రమే తప్పదన్నట్లుగా హస్తినలో మీడియాతో మాట్లాడటం, అదీ ముక్తసరిగా సరిపెట్టేయడంతో బీజేపీ ఏపీలో తెలుగుదేశం, జనసేనలతో కూటమిగా ఏర్పడేందుకు విముఖత చూపిందన్న విశ్లేషణలు వెల్లువెత్తాయి. అయితే పవన్ కల్యాణ్ హస్తిన పర్యటన తరువాత బీజేపీ కేంద్ర నాయకత్వంలో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నది. అలాగే రాష్ట్ర నాయకత్వ గళం కూడా మారింది. అంతకు ముందులా రాష్ట్రంలో అధికార వైసీపీ పట్ల సానుకూలత తగ్గినట్లు స్పష్టంగా గోచరిస్తోంది. అలాగే.. వైసీపీ సర్కార్ విధానాలపై బీజేపీ రాష్ట్ర సర్కార్ విమర్శల దాడి పెంచడం చూస్తుంటే.. పవన్ కల్యాణ్ హస్తిన పర్యటన తరువాత వైసీపీ సర్కార్ పట్ల బీజేపీ వైఖరి మారినట్లుగా స్పష్టమౌతోంది.అన్నిటికీ మించి వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి వద్దకు సీబీఐ వస్తోందన్న భావన కలిగితే చాలు ఏపీ సీఎం జగన్ అన్ని కార్యక్రమాలూ రద్దు చేసుకుని హస్తినలో వాలిపోయేవారు. ఈ సారి ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రిని సీబీఐ అరెస్టు చేసినా.. అవినాష్ రెడ్డిని విచారణకు రావాల్సిందిగా ఐదో సారి సమన్లు జారీ చేసిన జగన్ తన పర్యటనలైతే రద్దు చేసుకున్నారు కానీ.. హస్తిన బాట పట్టలేదు. అలాగే సీబీఐ భాస్కరరెడ్డిని అరెస్టు చేయడం, అవినాష్ రెడ్డిని ఐదో సారి విచారించేందుకు నోటీసు ఇవ్వడం, ముందస్తు బెయిలు కోసం అవినాష్ పిటిషన్ విచారణ సందర్భంగా సీబీఐ స్పష్టంగా అవినాష్ ను అవసరమైతే అరెస్టు చేస్తామని చెప్పడం చూస్తుంటే.. సీబీఐ దూకుడును అడ్డుకునే ప్రయత్నాలేవీ కేంద్రం నుంచి జరగడం లేదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు

## బద్వేలు పి.హెచ్.సిలో కరోనా కలకలం

డాక్టర్, హెడ్ నర్సు, మరొకరికి కరోనా

బద్వేలు బద్వేలు పట్టణంలో కరోనా కేసులు నమోదు అయ్యాయి.. బద్వేలు ప్రైమరీ హెల్త్ క్లీనిక్ లో పని చేస్తున్న ఓ డాక్టర్, హెడ్ నర్స్ తో పాటు లెప్రసీ ఆఫీసర్ కరోనా బారిన పడ్డారు. బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కరోనా కేసులు నమోదైనది వాస్తవమేనన్నారు. మొన్న ఒకరు, నిన్న ఇరువురు కరోనా బారిన పడ్డారన్నారు. రాష్ట్రంలో కరోనా కేసులు నమోదు అవుతుండడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా కరోనా వైరస్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామన్నారు. కరోనా వైరస్ మళ్లీ వస్తోందని, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్పిట్ లో కరోనా కిట్స్ ఉచితంగా ఇస్తున్నారన్నారు. దగ్గు, జలుబు, జ్వరం, గొంతునొప్పి వున్న వారు కరోనా టెస్ట్ లు చేయించు కోవాలని సూపరింటెండెంట్ కోరారు. కరోనా వ్యాప్తి చెందుతోందంటూ ప్రజల్లో లేని ఫోబియో పెట్టడం సరికాదన్నారు.

## మిల్లర్ల నుంచి నాణ్యమైన బియ్యం కొనుగోలు

అన్నప్రసాదం నాణ్యత మరింత పెంచేందుకు పాత విధానం ఆలోచన

- టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి

తిరుమల, ఏప్రిల్ 18 తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్న ప్రసాదాలు అందించడానికి మిల్లర్ల నుంచి నేరుగా బియ్యం కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లు టీటీడీ ఈవో ఎ వి ధర్మారెడ్డి చెప్పారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో మంగళవారం ఈవో, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ, టీటీడీ అన్నప్రసాదాలకు, ఇతర అవసరాలకు 2013 నుండి 2019వ సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి నాణ్యమైన సోనా మసూర బియ్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2019 లో ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు టెండర్ ద్వారా బియ్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారన్నారు. టెండర్ ప్రక్రియ ద్వారా బియ్యం కొనుగోలు చేయడం వల్ల వ్యాపారస్తులు, మిల్లర్ల వద్ద కొని టీటీడీకి సరఫరా చేస్తున్నారన్నారు. టీటీడీ నేరుగా రైస్ మిల్లర్ల వద్ద కొనుగోలు చేయడం వలన మరింత నాణ్యమైన బియ్యం అందుతాయని ఆయన చెప్పారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు అన్న ప్రసాదాలను మరింత రుచికరంగా అందించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మిల్లర్లు వారం రోజుల్లో బియ్యం సరఫరా రేటు తెలియజేస్తామని చెప్పినట్లు తెలిపారు. ఇటీవల టీటీడీ అన్నప్రసాదంలో బియ్యం బాగాలేవని భక్తుల నుండి ఫిర్యాదులు అందాయన్నారు. ప్రస్తుతం టెండర్ ద్వారా వ్యాపారస్తులు రూ.38 రూపాయలకు కేజి బియ్యం అందిస్తున్నారని ఈవో వివరించారు. గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు రైతు సాధికార సంస్థ, ఏపి మార్క్ ఫెడ్లతో ఒప్పందం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జేఈవో సదా భార్గవి, డిప్యూటీ ఈవోలు సెల్వం, పద్మావతి, జిఎం (కొనుగోలు) సుబ్రహ్మణ్యం జి ఎం ప్రొక్యూర్మెంట్, అన్న ప్రసాదం ప్రత్యేకాధికారి శాస్త్రి, ఇతర అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ప్రచార భేరి పాదయాత్ర




నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18 విభారె న్యూస్ :-. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నాడు నంద్యాల పట్టణంలో సీపీఐ సీపియం జాతీయ సమితి పిలుపు మేరకు , గుడిపాడి గడ్డ. ఆత్మకూరు బస్టాండు. నవీన్ నగర్. నడిగడ్డ మహానందీశ్వర దేవస్థానం పరిధిలో ప్రచార భేరి యాత్ర నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశాన్ని నాశనం చేస్తు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దించాలని వారు విమర్శించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం సీపీఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 137 వ మేడేను జయప్రదం చేయండి-ఏఐటీయూసీ

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో మంగళవారం నాడు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీ రఘురాం మూర్తి పి సుంకయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 1886 వ సంవత్సరం అమెరికాలోని చికాగో నగరం హే మార్కెట్ దగ్గర లక్షలాదిమంది కార్మికులు ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను రోజుకు 18 గంటల పని చేయిస్తున్న దాన్ని వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని నిర్వహించిన కార్మిక ప్రదర్శన పై ఫ్యాక్టరీ యజమానులు పాలక ప్రభుత్వం కార్మికుల ను అణచివేసేందుకు ఇలాంటి హెచ్చరికలు లేకుండా జరిపిన కాల్పుల్లో అనేకులు మరణించారని వేలాదిమంది గాయపడ్డారు రక్తం ఏరులై పారిందని ఈ ఘటన కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డను ఎర్రజెండగా కార్మికుల హక్కుల జెండాగా మన వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మేడేను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు. డి శ్రీనివాసులు. సోమన్న. తదితరులు పాల్గొన్నారు.




## రామకృష్ణ విద్యాలయ ఆట స్థలాన్ని పరిశీలించిన సిపిఐ నాయకులు



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో గత నాలుగు రోజులుగా రామ కృష్ణ విద్యాలయ ఆట స్థలం పై వివాదం నేపథ్యంలో మంగళవారం నాడు సీపీఐ నాయకులు సందర్శించారు . ఆ స్థలంలో ప్రెస్ క్లబ్.అంబేద్కర్ ఆడిటోరియం ఏర్పాటు చేయాలన్నారు . సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేశారు .నంద్యాల పట్టణంలో కోట్ల రూపాయల విలువైన మున్సిపల్ స్థలము రామకృష్ణ విద్యాలయం ఆట స్థలం ఆక్రమణకు గురవుతుందని తెలిసి ఆ స్థలాన్ని సిపిఐ బృందం జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. సహాయ కార్యదర్శి సోమన్న. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు. సిపిఐ ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి భాస్కర్. ఏఐటీయూసీ. పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు నాయకులు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీకి 1966 సంవత్సరంలో నివర్తి వెంకట సుబ్బయ్య గారు శ్రీనివాస హౌసింగ్ పేరిట లేవుట్ చేసినప్పుడు రామకృష్ణ విద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న పిల్లలకు 1/96. సెంట్ల భూమిని ఆటస్థలంగా కేటాయించడం జరిగిందని . అప్పటినుండి ఆట స్థలం గా ఉన్న ఆ స్థలంలో 2006 సంవత్సరంలో రైతు బజారుగా ఉంటే హైకోర్టు ద్వారా ఖాళీ చేపించి మున్సిపల్అధికారులకు ఆ స్థలాన్ని అప్పజెప్పడం జరిగిందని . కానీ గత వారం రోజులుగా. అధికార పార్టీగా ఉన్న నాయకుడు ఆ స్థలాన్ని లీజుకు తీసుకున్నాడని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తుంటే ఉన్నపలంగా మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా మున్సిపల్ అధికారులు ఉన్నపలంగా ఆ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించడం వైయస్సార్ టిడిపి పార్టీలకు చెందిన నాయకులు ఆ స్థలం కోసం ఘర్షణ వాతావరణం చోటు చేసుకునే విధంగా విమర్శలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. నంద్యాల పట్టణంలో నిరుపేదలు వేలాదిమంది ఇల్లు లేక నివాస స్థలాలు లేని వాళ్ళు ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి శాసనసభ్యులుగా నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఏ ఒక్కరికి ఒక సెంటు స్థలం ఇవ్వలేదని పట్టణంలో వేల వందల ఎకరాలు ప్రభుత్వ స్థలాలు భూకబ్జాలు జరుగుతున్న పట్టించుకోని అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులు వాటిపై ఎవరు ఏమి మాట్లాడకుండా నేడు ఆ స్థలంపై విమర్శ. ప్రతి విమర్శలు చేసుకోవడం విచారకరమని ఏ ప్రభుత్వం అధికారం ఉంటే ఆ పార్టీకి సంబంధించిన నాయకులే కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని పేదవాడికి ఏమాత్రం ఉపయోగము లేదని అన్నారు. నంద్యాల పట్టణంలో గతంలోనే అంబేద్కర్ భవనం ఏర్పాటు చేస్తామని గత ఏ ప్రభుత్వం అధికారం అంటే ఆ పార్టీకి సంబంధించిన నాయకులు హామీలు ఇచ్చారని ఆ హామీ నేటి వరకు అమలు కాలేదని. అదేవిధంగా నంద్యాల జిల్లా అయిన తర్వాత జిల్లా సెంటర్లో ప్రెస్ క్లబ్ కూడా లేదని వివాదమున్న ఆ స్థలంలో అంబేద్కర్ భవనము- ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. కాబట్టి ఏర్పాటు చేయాలని. పట్టణంలో శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారు అర్హులైన నిరుపేదలందరికి ఆక్రమంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని.టిడ్కో గృహాలను లబ్ధిదారులందరికీ అందజేయాలని.పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలా కాకుండా మున్సిపల్ అధికారులు ఆ స్థలం చుట్టూ కాంపౌండ్ కట్టించి అధికార పార్టీ నాయకులకు అయినా గాని ఎవరికైనా గాని 100 సంవత్సరాలు లీజు ఇవ్వాలని చూస్తే స్థలంలో ఎర్రజెండాలు పాతి .ప్రెస్ క్లబ్ -అంబేద్కర్ భవనం నిర్మాణానికి సిపిఐ సహకారం అందించి పూర్తి చేస్తామని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్తామని నాయకులు అన్నారు.

## ఆధార్ మొబైల్ క్యాంపును ప్రజలు ఉపయోగించు కోవాలి

### ---వెంకట దాస్ అసిస్టెంట్ కమిషనర్

నంద్యాలనంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18 విభారె న్యూస్ :-గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ గారి ఆదేశానుసారం మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం ప్రతినెల చివరి వారంలో ఆధార్ మొబైల్ క్యాంపు నిర్వహించబడునని . నంద్యాల పట్టణంలోని వార్డ్ సచివాలయల యందు ఏప్రిల్ నెల 18,19,20 మరియు 26,27వ తేదీలలో మొబైల్ ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుచున్నదని అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసారి ఈ క్యాంపు నందు ఆధార్ అప్డేట్ నందు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా తెలియజేయడమైనది . పట్టణంలో దాదాపుగా 40,000 మంది ఆధార్ అప్డేషన్ చేయించు కోవాల్సిన వారు ఉన్నారని . మరియు ఎస్ డి జి . సర్వేనెంబర్ ఆధార్ అప్డేట్స్ ఎక్కువ గా పెండింగ్ ఉన్నాయని కావున ఈ ఆధార్ స్పెషల్ క్యాంపు సంబంధించి అందరూ వార్డు సచివాలయ సిబ్బంది ముఖ్యంగా అడ్మిషన్ సెక్రెటరీ , ఎడ్యుకేషన్ సెక్రెటరీ వెల్ఫేర్ సెక్రెటరీ, మహిళా పోలీసులు రెవిన్యూ సెక్రెటరీలు వాలంటరీలు వార్డ్ కౌన్సిలర్ యొక్క ఆధ్వర్యంలో ప్రజలందరికీ తెలియజేసి ఉపయోగించుకోవాల్సిందిగా సూచించారు . మీ వార్డు పరిధిలో ఉన్నటువంటి ఆధార్ అప్డేషన్ పెండింగ్ ఉన్నటువంటి వారందరూ ఈ సేవలు ఉపయోగించుకునే విధంగా చూడవలెనని కోరారు .



## ఆల్ మేవ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 18 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనాజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా ఆల్మేవా గౌరవ అధ్యక్షులు అబులైస్, జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, అసోసియేట్ అధ్యక్షులు డా. జఫ్రుల్లాల ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో అవసరార్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ నబీరసూల్, మహమ్మద్ గౌస్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ జాకీర్ హుస్సేన్, సమాచార శాఖ ఉద్యోగి ఆసిఫ్ అహ్మద్, మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ జాకీర్ హుస్సేన్, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే మైనారిటీ ఉద్యోగస్తులు స్వచ్ఛందంగా వారి జాకాత్ సొమ్ము నుండి ఆన్లైన్ ద్వారా ?1,84,000 పంపించగా ఈ సొమ్ముతో అందరితో పాటు బీదవారు కూడా రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకొనుటకు కావలసిన ?467/-

### ---- పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలని సమూన్

విలువచేసే సరుకులు కలిగిన 390 రంజాన్ తోఫా కిట్లు తయారుచేసి పంపిణీ చేశామన్నారు. ఈ కిట్లను ఆల్ మేవా జిల్లా కార్యవర్గ సభ్యులు, అవసరార్ధులకు గుర్తించి వారి ఇళ్లకు చేరవేస్తారన్నారు. జిల్లా కలెక్టర్ ఆల్ మేవా సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆల్మేవ ఉద్యోగుల సమస్యలతో పాటు వెల్ఫేర్ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ ఉంటుందని శాంతికి, సహనానికి నిదర్శనమై మానవతను యావత్ ప్రపంచానికి పరిచయం చేస్తూ నెల రోజులపాటు చక్కటి నైతిక శిక్షణ ఇచ్చే ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఒక పుణ్యకార్యానికి 70 పుణ్యఫలాలు ఎక్కువగా లభించే ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఆల్ మేవ పిలుపును ఆదరించి సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగి దాతకు ఆల్ మేవ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యాన్ని దైవం స్వీకరించి ఇహ-పర లోకాలలో మంచి ఉన్నత ప్రతిఫలాన్ని ప్రసాదించాలని కోరారు. ముందస్తుగా అందరికి పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉండవల్లి కొండ దగ్గరలో టీడీపీ అందోళన

మంగళగిరి గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, ఉండవల్లి కొండ వద్ద టీడీపీ నాయకులు అందోళనకు దిగారు. అక్రమ తవ్వకాలను నిరసిస్తూ మండుటెండను సైతం లెక్క చేయకుండా ఆందోళన చేపట్టారు. మంగళవారం ఉదయం నుంచి కొండ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులను పోలీసులు ను అరెస్ట్ చేసారు. తవ్వకాలకు సంబంధించిన పర్మిషన్లను చూపించమన్నందుకు అరెస్ట్ చేసారని అందోళనకారులు ఆరోపించారు.

## నెలంతా పాడితే 750 ఇచ్చేవారు! గాయని ఉషా ఊతప్



నిండైన కట్టుబొట్టు.. విలక్షణ గాత్రం.. అబ్బురపరిచే హుషారుతో ఆలపించడం ప్రఖ్యాత గాయిన ఉషా ఉతప్ ప్రత్యేకత. ఆమె పాడుతుంటే వింటున్న వారి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆ గాత్రంతో వైమరిచిపోయే తెలియకుండానే ఆ పాటకు తగ్గట్టు శరిరంలో కదలికలు మొదలవుతుంటాయి. ఆ గొంతులో ఏదో మ్యాజిక్ ఉందనిపిస్తుంది. ఆమె పాట ఉవ్వెత్తున ఎగసిపడే కెరటం.విన్నవారెవరైనా ఎగరి గంతెయ్యా ల్సిందే. భారతీయ పాప్ గీతాలకు ఉషా ఉతుప్ ఓ చిరునామ. 'డిస్కోడ్యాన్సర్.. షాలిమార్ షాన్' వంటి చిత్రాల్లో ఆమె పాడిన పాటలు ఇప్పటికీ నాటి యువతనే కాదు.. ఈనాటి కుర్రకారునూ ఉర్రూతలూగిస్తాయి. తెలుగులో 'కీచురాళ్లు' చిత్రంలో ఆబమె పాడిన 'కీచురాళ్ళు చీకటింట మగ్గు చిచ్చురాళ్ళు... కీచురాళ్లు గొంతు చించుకున్న రేయికోళ్ళు'. ఈ ఒక్క పాటతోనే తెలుగులో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకున్నారు.టాలీవుడ్ లో వేళ్ళమీద లెక్కపెట్టగలిగే పాటలే పాడినా ఆమె తెలియని సంగీత ప్రియులు ఉండరు. అయితే ఉషా ఊతప్ జీవితంలో ఆరంభంలో చాలా కష్టాలే ఉన్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కెరీర్ ప్రారంభానికి ముందు ప్రయాణం గురించి రివీల్ చేసారు.ప్రోఫెషనల్ సింగర్ కావడానికి ముందు ఉషా ఓ క్లబ్ సింగర్ గా జీవితం ప్రారంభించారు అన్నది ఎంత మందికి తెలుసు? ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. 'సినిమాల్లోకి రాక ముందు ఓ హోటల్ లో పాడేందుకు కాంట్రాక్టు కుదుర్చుకున్నాను. ఈ విషయంలో మా ఆంటీ ఒకరు సాయపడ్డారు. అప్పుడు నాకు 750 రూపాయలు వచ్చేవి. నెలంతా పాడినందుకు వచ్చిన పారితోషికం అది.క్లబ్ లో నుంచుని పాడటం ఎంతో అద్భుతంగా అనిపించేది. ఆ రోజుల్లో అత్యధిక వేతనం పొందే నైట్ క్లబ్ సింగర్ నేనే. అప్పుడే దేవ్ ఆనంద్ ఓ రోజు నా పాట వినేందుకు ఢిల్లీలోని నైట్ క్లబ్ కి వచ్చారు. కార్యక్రమం ముగిసిన తర్వాత నా దగ్గరకు వచ్చి 'హరే రామ హరే కృష్ణ' ప్రాజెక్ట్ లో పనిచేస్తారా? అని అడిగారు.ఆ సమావేశం నాకెంతో ప్రత్యేకమైనది. ఎందుకంటే నా స్వరాన్ని...నేను పాడిన విధాన్ని ఆయన ఎంతో మెచ్చుకున్నారు. ఆ తర్వాత గ్రేట్ కంపోజర్లు అయిన ఆర్డీ బర్మన్.. బప్పీల హరి వంటి వారితో పనిచేశాను'అని తెలిపారు.




## సౌత్ ఇండస్ట్రీపై తాప్సీ వివాదాస్పద వ్యాఖ్యలు

2010 సంవత్సరంలో మంచు మనోజ్ హీరోగా నటించిన 'ఝుమ్మంది నాదం' చిత్రంతో హీరోయిన్ గా తాప్సీ పరిచయం అయింది. మొదటి సినిమానే రాఘవేంద్ర రావు వంటి దిగ్గజ దర్శకుడి దర్శకత్వంలో చేయడంతో తాప్సి కెరీర్ దూసుకు పోతుందని అప్పుడే అంతా భావించారు. అన్నట్లుగానే మొదటి సినిమా ఫ్లాప్ అయినా కూడా టాలీవుడ్ లో మంచి ఆఫర్లు వచ్చాయి.స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశం దక్కింది. కానీ నటిగా ఆమెకు కమర్షియల్ బ్రేక్ మాత్రం దక్కలేదు. భారీ విజయాలు ఆమె ఖాతాలో పడలేదు. దాంతో హిందీలో ఛష్మే బద్దూర్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. సౌత్ లో నటిస్తూనే హిందీలో కూడా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. 2016 నుండి హిందీ సినిమాల్లో బిజీ అయ్యింది. హిందీ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టి పదేళ్లు పూర్తి అయిన సందర్భంగా తాప్సీ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.తాజాగా ఒక చిట్ చాట్ లో తాప్సి మాట్లాడుతూ.. బాలీవుడ్ లో మంచి కథలను ఎంపిక చేసుకోవడం వల్ల మంచి ఫలితాలు వచ్చి ఇన్నాళ్ల పాటు కొనసాగాను అంటూ చెప్పుకొచ్చింది. సౌత్ సినీ ఇండస్ట్రీలో హీరోయిన్ గా నటించిన సమయంలో స్టార్ డమ్ దక్కింది కానీ నటిగా ఎప్పుడు కూడా సంతృప్తి దక్కలేదు అంటూ తాప్సీ కామెంట్స్ చేసింది.తాప్సి కామెంట్స్ ప్రస్తుతం వివాదాస్పదం అవుతున్నాయి. సౌత్ లో ఎన్నో పెద్ద సినిమాల్లో నటించడంతో పాటు కొన్ని మంచి పాత్రల్లో నటించి మంచి పేరు దక్కించుకుంది. అయినా కూడా నటిగా సౌత్ లో నటించడం వల్ల సంతృప్తి దక్కలేదు అనడం సౌత్ సినీ ఇండస్ట్రీని అవమానించినట్లే అంటూ సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి.బాలీవుడ్ లో మంచి కథలు ఎంపిక చేసుకుని నటించడం వల్ల సంతృప్తి దక్కిందని.. సౌత్ లో స్టార్ డమ్ దక్కినా సంతృప్తి దక్కలేదని తాప్సి చేసిన వ్యాఖ్యలపై పలువురు పలు రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.



## వారిద్దరిలో ఎవరు ఉన్నా, సీఎస్‌కేకు సీన్ సితార అయ్యేది..!




ఐపీఎల్-2023లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో నిన్న (ఏప్రిల్ 17) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన హైఓల్టేజీ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 8 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం విధితమే. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు పోటాపోటీగా విధ్వంసం సృష్టించి పరుగుల వరద పారించారు. సీఎస్‌కే తరఫున డెవాన్ కాన్వే (45 బంతుల్లో 83; 6 ఫోర్లు, 6 సిక్సర్లు), శివమ్ దూబే (27 బంతుల్లో 52; 2 ఫోర్లు, 5 సిక్సర్లు) రెచ్చిపోగా.. ఆర్సీబీ ఆటగాళ్లు డుప్లెసిస్ (33 బంతుల్లో 62; 5 ఫోర్లు, 4 సిక్సర్లు), మ్యాక్స్‌వెల్ (36 బంతుల్లో 76; 3 ఫోర్లు, 8 సిక్సర్లు) ప్రత్యర్ధి బౌలర్లను ఊచకోత కోశారు. అయితే అంతిమంగా సీఎస్‌కేనే విజయం వరించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 226 పరుగులు చేయగా.. ఆర్సీబీ 20 ఓవర్లు ఆడి 8 వికెట్లు కోల్పోయి 218 పరుగులకే పరిమితమైంది.కాగా, భారీ లక్ష్య ఛేదనలో 15 పరుగులకే 2 వికెట్లు కోల్పోయినప్పటికీ, ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన పోరాటపటిమ కనబర్చి, సీఎస్‌కేకు ముచ్చెమటలు పట్టించిన ఆర్సీబీపై ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆరంభంలోనే కోహ్లి వికెట్ కోల్పోయినా డెప్లెసిస్, మ్యాక్సీ చూపించిన తెగువకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ ఫ్రాంచైజీ ఈ ఫ్రాంచైజీ అన్న తేడా లేకుండా అన్ని జట్ల అభిమానులు డుప్లెసిస్, మ్యాక్సీ బ్యాటింగ్ విన్యాసాలను కొనియాడుతున్నారు. మరో ఓవర్ పాటు వీరిద్దరిలో ఎవరో ఒకరు ఉండి వుంటే సీఎస్‌కేకు సీన్ సితార అయ్యేదని కామెంట్లు చేస్తున్నారు. ఈ విషయాన్ని మ్యాచ్ అనంతరం ధోని సైతం అంగీకరించాడు.వాస్తవానికి మ్యాక్స్‌వెల్, డుప్లెసిస్ ఔటయ్యే సమయానికి ఆర్సీబీ పటిష్టమైన స్థితిలో ఉండింది.14 ఓవర్లలో ఆ జట్టు 159 పరుగులు చేసింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**